REGD. NO. A-18 ఏడిప్రతి 0-20 న. పై. 18-10-63 శుక్రవారం

# జమీన్‌రైతు

సంస్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు

సంపుటి 35 ] సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి [ సంచిక 42



నాయుడుపేట ఆస్పత్రిలో శ్రీ కె. రెడ్డప్ప కట్టించిన ప్రసూతి వార్డు ప్రారంభోత్సవం. చిత్రంలో డాక్టరు బెజవాడ గోపాలరెడ్డి, మంత్రి శ్రీ వి. సి. కలరు.

# రాష్ట్రకాంగ్రెస్ ఎన్నికాధికారి జాధవే!

## ఎన్నికలకార్యక్రమం ప్రారంభించుటకు చర్యలు తీసుకోవలసిందిగా

## జాధవ్‌కు, పిసిసి కి ఏఐసిసి ఆదేశం

గత వారంరోజులలోనూ మరీ ముఖ్యముగా ఢిల్లీ లో కాంగ్రెస్‌వర్కింగ్‌కమిటీ సమావేశం జరిగినదగ్గర నుంచీ దేశం వల్లనైనా, ఆంధ్ర రాజకీయరంగం మాత్రం గరమెక్కుతూనే వున్నది.

కాంగ్రెస్‌వర్కింగ్‌కమిటీ సమావేశంలో పాల్గొని తిరిగివచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు రాష్ట్రవ్యవహారాలకు సంబంధించిన ప్రధానవిషయాలపై వివాదాస్పదమైన ప్రకటనగావించారు.

ప్రదేశ్ రిటర్నింగ్ ఆఫీసరుగా తులసీదాస్‌జాధవ్ కంటిన్యూ అయి, ఎన్నికలు జరిపించే అవకాశంలేదనీ, పిసిసి ప్రతినిధి శ్రీ బన్సీలాల్ కొట్టిపారవేసిన లక్షయాభైవేల సభ్యత్వము పునరుద్ధరింపబడుతుందనీ, ఆతర్వాతనే ఎన్నికలు ప్రారంభమవుతాయనీ ధ్వనించే ప్రకటనచేశారు మన ముఖ్యమంత్రి.



రాష్ట్రకాంగ్రెస్ ఎన్నికల అధిపతి శ్రీ జాధవ్

మనలుకున్న లాల్‌బహదూర్‌గారి కాకుండాను, ప్రత్యక్షంగా పొందియున్న మొరార్జీగారి కాకుండా, అందరిమధ్య ఏమవుతుందనే విషయం తర్వాతచూదాం. ముందు ఆంధ్రలో గ్రూపులంటూ ఈసంవత్సరాంతము సమసిపోతాయని వారు వెలిబుచ్చిన ఆశాభావముకు అహంభావమే కారణమని మాజీమంత్రి వర్గీయులు విపరీత వ్యాఖ్యానాలు తీయటం అంతసమంజసంగాలేదు. కామరాజ పథకం ప్రకారం, రాష్ట్రాలలో గ్రూపు తత్వాలు తొలగాలంటే, గ్రూపు కట్టుకున్నవారందరినీ సంతృప్తి పరచాలనిగాదు. ఏ గ్రూపుకు చెందినవారైనాసరే యోగ్యతలకు తగిన బాధ్యతలు వప్పగించి, కాంగ్రెస్‌ను, ప్రభుత్వాన్ని సవ్యంగా నడుపుకోవాలనేది కామరాజ పథకం మూలతత్వము. కానీ ఎవరికి తోచిన వ్యాఖ్యానాలు వారు చేసుకుంటుంటే, గ్రూపు తత్వాలు తగ్గకపోగా పెరిగే ప్రమాదంవుంది. ఈవిషయాన్నే ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ బ్రహ్మయ్యగారు మరోఅడుగు

## జాధవ్ చేతిమీదుగా ఎన్నికల'గారడీ'ని


## మంత్రివర్గీయులు సాగనీయకపోవచ్చు

మరోసందర్భంలో పత్రికావిలేఖరులతో మాట్లాడుతూ (క్రొత్త వర్కింగ్‌కమిటీ యేర్పడేలోగా) జనవరిలోగా మనరాష్ట్రములో కాంగ్రెస్‌యెన్నికలు జరుగబోవన్నారు.

ఈ ప్రకటనలన్నీ వివాదాంశాలైనాయి. అసంతృప్తవాదుల ప్రతినిధిగా ఒక 'రాజు' గారు ఈ ప్రకటనాంశాలన్నీ వాస్తవవిరుద్ధములని ఖండించారు. ఢిల్లీనుంచి తనకు అందిన సమాచారమునుబట్టి తులసీదాస్ జాధవ్‌ను పి. ఆర్. ఓ. పదవినుంచి తొలగించలేదనీ, బన్సీలాల్ కొట్టివేసిన సభ్యత్వమును వర్కింగ్‌కమిటీ పునరుద్ధరించలేదనీ, పైపెచ్చు వీలైనంతత్వరలో వెంటనే మిగిలిపోయిన రాష్ట్రాలలో కాంగ్రెస్ ఎలిక్షన్లుయెన్నికలు జరగాలని వర్కింగ్‌కమిటీ తీర్మానించినట్లు ఆ రాజుగారు ప్రకటించటమేగాక రాష్ట్రంలో గ్రూపులు సమసిపోలేదనే ప్రకటనగావించి, అసంతుష్టులకు క్రొత్తఊపిరిపోశారు.

ఢిల్లీలో అధిష్ఠానవర్గంనాయకులు యీసారి కాంగ్రెస్‌అధ్యక్షులుగా శ్రీ కామరాజనాడార్ వుండాలని ఏకగ్రీవంగా నిర్ణయించుకున్నారు. పాటిల్ సూచించిన అతుల్యఘోషుగానీ, న్యాహాజీ మనసులో నుంచి, అందరికీయిష్టుడుగ శ్రీ కామరాజనాడార్, "నాకు వద్దు వద్దు" అంటున్నా, తప్పనిసరిగా యీసారి కాంగ్రెస్ అధ్యక్షులవుతున్నారు.

నాడార్ కాంగ్రెస్ అధ్యక్షులు కాబోతున్నారనే ఉత్సాహంలో మైమరచిపోయిన



రాష్ట్రకాంగ్రెస్ అధిపతి శ్రీ బ్రహ్మయ్య

శ్రీ నీలం సంజీవరెడ్డిగారు తాముగా చెప్పవలసినవసరంలేని విషయాలను అనవసరంగా వెలిబుచ్చి, వివాదము రేగటానికి కారకులయ్యారు.

ఎన్నికల కాండకు సంబంధించి వివాదం ముందుకువేసి వివరించారు. రాష్ట్ర నాయకుడు శ్రీ సంజీవరెడ్డిగారు అందరినీ కూడకట్టుకుని, ఎవరికి యుక్తమైన బాధ్యతలను కొంచెం వెనకా ముందుగా అందరికీ వప్పగించుతూ, ఆంధ్రలో గ్రూపులనేవిలేకుండా చేస్తారనీ, వారి ఈ ప్రయత్నముకు తోడ్పేందుకు అవసరమైతే తాను పి. సి. సి. అధ్యక్ష పదవినికూడా వదులుకొనగలననీ శ్రీ బ్రహ్మయ్యగారు విశదీకరించారు.

మరి యిందులో అసంతుష్ట వర్గంలోని రాజకీయజ్ఞులకు నియంతృత్వ ధోరణి ఎక్కడ కన్పించిందో దురూహ్యం. స్వంత అభిప్రాయాలను, సమస్యలను పదిమందికీ ఆపాదించి, అంటకట్టి ప్రయత్నము చేసే మహానుభావులు అటూ యిటూగూడా కొద్దిమంది వుండవచ్చును. అలాంటివారి ఆటలు కట్టించకున్నా, సాగనీయని సూత్నపరిస్థితి ఏర్పడగలదనే మంత్రి వర్గీయుల ఆశాభావము.

రాష్ట్రంలో ఏదో విధమైన వివాదం వుంటేతప్ప రాజకీయ ప్రాబల్యం పొందలేనివారు కొందరు వుండవచ్చు. వారంతా గ్రూపులమధ్య రాజీ కుదరకుండా వుంచేందుకే పరిస్థితులను తొందరపరచవచ్చును.

—తరువాయి 7 వ పేజీలో

దశరా పండుగకు
మీ ఆనందానికి మేరవుండదు.
క్రొత్తరకాలు - క్రొత్తడిజైన్లు - అన్నీ సరిక్రొత్తే.



సిల్కు ప్యాలెస్
ట్రంకురోడ్డు (ఫోన్ : 52.) నెల్లూరు

